ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, ఏఎంసీ ఆనంద్, బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు. – రామంతాపూర్, డిసెంబర్ 8

ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి అభినందనల వెల్లువ

సైనిక్‌పురిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పర్వీణ్, మాజీ అధ్యక్షురాలు కృష్ణవేణియాదవ్, ఉద్యమ నాయకురాలు లక్ష్మి శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. – మల్లాపూర్, డిసెంబర్ 8

దైవచింతనతో మానసిక ప్రశాంతత

అయ్యప్ప పడి పూజల్లో ఎమ్మెల్యే బండారి

రామంతాపూర్, డిసెంబర్ 8: దైవచింతనతో మానసిక ప్రశాంతంత కలుగుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లోని అపార్టుమెంట్‌లో అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయ్యప్పమాల ధరించిన స్వాములు ఎంతో కఠోరమైన దీక్షలను కొనసాగించి స్వామి సేవలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముత్యాల నర్సింహ, దయాకర్‌రెడ్డి, మహేందర్, అశోక్, మంజుల, సంధ్యారాణి పాల్గొన్నారు.

నెహ్రూనగర్‌లో జరిగిన అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

కళాశాల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హామీ

నేరేడ్‌మెట్, డిసెంబర్ 8: వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శైలజతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కళాశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.రాజు, డాక్టర్ రమేశ్, జగన్, అహల్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: మర్రి

మల్కాజిగిరి, డిసెంబర్ 8: ప్రజా సమస్యలను పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని పలువురు నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాలనీలు, బస్తీల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ఎన్నికల సమయంతో బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం పనిచేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, బాబు, విష్ణు, రామాంజనేయులు, సాయియాదవ్, రవి, మనోజ్, జాన్, సృజన్, కునాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిని అభినందిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి: పన్నాల

మల్లాపూర్, డిసెంబర్ 8: డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో డీఈ రూప, ఏఈ స్రవంతిలతో కలిసి డివిజన్‌లో జరుగుతున్న పనులను ఆయన సమీక్షించారు. పెండింగ్‌లోని పనులను పూర్తి చేయాలని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి

నేరేడ్‌మెట్, డిసెంబర్ 8: వినాయకనగర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం కాకతీయనగర్ లిటిల్‌ప్లవర్ స్కూల్ వద్ద సుమారు రూ.1.10 లక్షల వ్యయంతో బాక్స్‌డ్రైన్ పనులను అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బాక్స్‌డ్రైన్ నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు కార్పొరేటర్ సూచించారు.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శానిటేషన్ సమస్యలపై చర్యలు

రామంతాపూర్, డిసెంబర్ 8: రామంతాపూర్ డివిజన్‌లోని కాలనీల్లో శానిటేషన్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ బండారి శ్రీవాణీవెంకట్‌రావు స్పష్టం చేశారు. శుక్రవారం రామంతాపూర్ వార్డు కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ చందన, సూపర్ వైజర్ సుదర్శన్, కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపు కాప్రా కాపుల కార్తిక వనభోజనలు

చర్లపల్లి, డిసెంబర్ 8: కాప్రా కాపు కులాల 24వ కార్తికమాస వనభోజన మహోత్సవానికి నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని 'కాప్రా కాపు కులాల ఐక్యవేదిక' అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. రాధిక చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 10వ తేదిన ఆదివారం కాపు సంఘం ప్లాట్స్, మధురనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, కీసరలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరుకాపు, తూర్పు కాపులు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాప్రా కాపు కులాల ఐక్యవేదిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ లెక్కింపు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 8: ఆనంద్‌బాగ్ చౌరస్తాలో ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయం హుండీ లెక్కింపు శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి మధుబాబు పర్యవేక్షణలో జరిగింది. మొత్తం 77 రోజుల హుండీ లెక్కింపు ద్వారా రూ.3,78,949 ఆదాయంతో పాటు బంగారం 3 గ్రాముల 65 మిల్లీ గ్రాములు వచ్చిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ.బి.రవీంద్ర రెడ్డి వెల్లడించారు. హుండీ లెక్కింపులో ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు, అర్చకులు, ఆలయ మాజీ చైర్మన్లు పాల్గొన్నారు.